ప్రజావాణి ఎప్పటి వార్తలు అప్పుడే...

మన సమగ్ర

# ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

గురువారం , 10, సెప్టెంబర్, 2026

తెలుగు డైలీ

5 PM

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY https://epaper.prajavaani.net


## ఆర్టీసీని నిర్వీర్యం చేసిన టీఆర్ఎస్



హైదరాబాద్, సెప్టెంబర్ 10: ఆర్టీసీ పేద ప్రజలకు లైఫ్ లైన్ లాంటిదని తెలంగాణ రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకార్ అభివర్ణించారు. గురువారం అసెం బ్లీలో ఆర్టీసీపై సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమా ధానం ఇచ్చారు. హైదరాబాద్‌లో మినీ ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని చూస్తున్నామని తెలిపారు. హైద రాబాద్ నగరంలో 540 ఎలక్ట్రికల్ బస్సులు నడుసు _న్నాయని వివరించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన రోజే అసెంబ్లీ నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని గుర్తు చేశారు.గత ప్రభుత్వం టీజీఎస్ ఆర్టీసీని నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. ఆర్టీసీ డిపోల లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. యాదాద్రి జిల్లాలోని వంగపల్లి మండలంలో ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగే విధంగా చర్యలు తీసుకుం టామని స్పష్టం చేశారు. అలాగే ఆసిఫాబాద్, కాగజ్ నగర్‌లో ఆర్టీసీ డిపోల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. మిర్యాలగూడలో నూతన డిపో ఏర్పాటుపై త్వరలో నిర్ణ యం తీసుకుంటామని ప్రకటించారు. చనిపోయిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.

### 22ఏ భూములపై చర్చకు డిమాండ్ మండలిలో రసాభాస

# బీఆర్ఎస్ వాకౌట్

- చైర్మన్ పోడియం వైపు దూసుకెళ్లిన బీఆర్ఎస్ సభ్యులు
- 22ఏ భూములపై చర్చకు అనుమతించపోవడంతో వాకౌట్ చేసిన సభ్యులు
- మార్షల్స్ వ్యవహరించిన తీరుపై మధుసూదనాచారి మండిపాటు



హైదరాబాద్ :తెలంగాణ శాసనమండలిలో 22ఏ నిషేధిత భూముల వివాదంపై ఈరోజు తీవ్ర గందరగోళం నెలకొంది. సభ ప్రారంభమైన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ల్యాండ్ రికార్డులు, 22ఏ భూములకు సంబంధించిన సమస్యలపై తక్షణమే పూర్తిస్థాయి చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ సభ్యులు వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించారు. అయితే మండలి చైర్మన్ ఈ వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తూ, ముందస్తు ఎజెండా ప్రకారం ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని చేపట్టారు. చైర్మన్ నిర్ణయాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ సభ్యులు పోడియం వైపు దూసుకెళ్లి నినాదాలు చేయడంతో సభలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ క్రమంలో సభను సజావుగా సాగనివ్వాలని, ప్రజా సమస్యలపై చర్చించేందుకు సభ్యులు తమ స్థానాల్లో కూర్చుని సహకరించాలని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేసినప్పటికీ బీఆర్ఎస్ నేతలు శాంతించలేదు. ప్రభుత్వం చర్చకు భయపడుతోందని ఆరోపిస్తూ సభ జరుగుతున్న తీరుకు నిరసనగా బీఆర్ఎస్ సభ్యులందరూ మండలి నుంచి వాకౌట్ చేసి బయటకు వెళ్లిపోయారు. వాకౌట్ అనంతరం మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి మీడియాతో మాట్లాడుతూ... శాసనమండలి ప్రాంగణంలో ప్రతిపక్ష సభ్యుల పట్ల మార్షల్స్ ప్రవర్తించిన తీరును తప్పుబట్టారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న ప్రజాప్రతినిధుల హక్కులను భంగపరిచేలా మార్షల్స్ వ్యవహరించడం శోచనీయమని ఆయన మండిపడ్డారు.

## కేటీఆర్, హరీశ్ రావుపై లైంగిక వేధింపుల కేసు



హైదరాబాద్ :తెలంగాణ అసెంబ్లీ వద్ద విధి నిర్వహణలో ఉన్న మహిళా పోలీసులతో దురుసుగా ప్రవర్తించారన్న ఆరోపణలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి టి. హరీశ్‌రావు సహా నలుగురు నేతలపై పోలీసులు లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారు. ఓ మహిళా కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైఫాబాద్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.వివరాల్లోకి వెళితే.. సోమవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా గేట్ నెం.3 వద్ద మహిళా కానిస్టేబుళ్లు భద్రతా విధుల్లో ఉన్నారు. ఆ సమయంలో రాజకీయ నినాదాలున్న నల్ల టీ-షర్టులు ధరించి, ప్లకార్డులతో కేటీఆర్, హరీశ్‌రావు సహా పలువురు బీఆర్ఎస్ నేతలు అక్కడికి చేరుకున్నారు. నిబంధనల ప్రకారం అలాంటి దుస్తులు, వస్తువులకు అనుమతి లేదని పోలీసులు చెప్పగా, బీఆర్ఎస్ నేతలు దుర్భాషలాడారని మహిళా కానిస్టేబుల్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.హరీశ్‌రావు, కేటీఆర్ తమను అవమానకర రీతిలో దూషించారని ఆమె తెలిపారు. హరీశ్‌రావు తన టీ-షర్టును విప్పి ఓ పోలీసు అధికారిపైకి విసిరి, మహి ళా సిబ్బంది ముందే అర్ధనగ్నంగా నిలబడ్డారని ఆరో ఓపించారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కూడా అదే విధంగా ప్రవర్తించి, తమకు తీవ్ర ఇబ్బంది కలిగించారని ఫిర్యాదులో వివరించారు. ఆమె ఫిర్యాదు ఆధారంగా పోలీసులు దాడి, ప్రభుత్వ ఉద్యోగుల విధు లకు ం వంటి భారతీయ న్యాయ సంహిత (బీఎ న్ఎస్) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## ఏపీకి మరో కీలక రైల్వే ప్రాజెక్టు.



అమరావతి:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైల్వే కనెక్టివిటీని మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రేణిగుంట-అరక్కోణం సెక్షన్‌లో మూడవ, నాలుగవ రైల్వే లైన్ల నిర్మాణానికి కేంద్ర కేబినెట్ గురువారం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని తిరుపతి, చిత్తూరు జిల్లాలకు మేలు జరగనుంది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'ఎక్స్' వేదికగా స్పందించారు. "ఎన్డీయే డబుల్ ఇంజిన్, బుల్లెట్ ట్రైన్ సర్కార్ హయాంలో ఆంధ్రప్రదేశ్ కనెక్టివిటీకి మరో పెద్ద ఊతం లభించింది. రేణిగుంట-అరక్కోణం సెక్షన్‌లో 3వ, 4వ లైన్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులో భాగంగా ఏపీ పరి ధిలోని తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో 46 కిలోమీటర్ల మేర రూ.1,157 కోట్ల వ్యయంతో పనులు జరుగుతా యి" అని ఆయన పేర్కొన్నారు. ఈ కొత్త లైన్ల నిర్మాణంతో రైళ్ల రద్దీ తగ్గడమే కాకుండా, రైళ్ల రాకపోకల్లో సమయపాలన మెరుగుపడుతుందని చంద్రబాబు వివరిం చారు. ముఖ్య ంగా తిరుపతికి వెళ్లే యాత్రికు లు, ప్రయాణికులకు ఇది ఎంతో ప్రయోజన కరంగా ఉంటుందని, సరుకు రవాణా కూడా నిర్ణయాన్ని స్వాగతించారు. "దేశవ్యాప్తంగా రూ.10,021 కోట్ల విలువైన ఐదు మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులతో భారతీయ రైల్వే నెట్‌వర్క్ రూపురేఖలు మారనున్నాయి. దీనిద్వారా దాదాపు 540 కిలోమీటర్ల కొత్త సామర్థ్యం అందుబాటులోకి వస్తుంది" అని ఆయన తెలిపారు.

### ఫాంహౌస్ నుంచే దళితులపై దాడులకు ప్రణాళికలు

## రచిస్తున్నారు



అసెంబ్లీ సమావేశాల వేళ అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య పోరు తీవ్రరూపం దాల్చింది. బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ కక్షపూరిత కుట్రలు చేస్తోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు."కాంగ్రెస్ శ్రేణులు డప్పులు కొడితే ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫాంహౌస్ ఏమైనా మైలపడిందా? దాన్ని శుద్ధి చేయడం ఎంతవరకు సమంజసం?" అని బీఆర్ఎస్ నాయకులను ఆయన సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలకు ప్రజాసమస్యలు పట్టవని, కేవలం రేవంత్ రెడ్డిపై ఉన్న కడుపుమంటతోనే అసెంబ్లీని అభాసుపాలు చేస్తూ అరాచకాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.దళిత వర్గానికి చెందిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ రెడ్డి తీవ్ర పదజాలంతో దూషించడాన్ని ఖండిస్తూ ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫాంహౌస్ వద్ద నిర్వహించిన 'చావు డప్పు' నిరసనపై బీఆర్ఎస్ నేతలు రాజకీయం చేస్తున్నారని దయాకర్ విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత ఫాంహౌస్ నుంచే దళితులపై దాడులకు, ప్రభుత్వంపై కుట్రలకు ప్రణాళికలు రచిస్తున్నారని ఆరోపించారు. వారే తప్పులు చేసి, పైగా ప్రభుత్వంపై నిందలు వేయడం బీఆర్ఎస్‌కే చెల్లిందని, వారి నాటకాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

### రేవంత్ రెడ్డిపై సభాహక్కుల ఉల్లంఘన

# నోటీసులు ఇస్తాం


- కాంగ్రెస్ పార్టీ ఫేక్ సోషల్ మీడియా అకౌంట్ల ద్వారా దాడి చేస్తోందన్న హరీశ్
- ఫేక్ అకౌంట్లలోని పోస్టులను అసెంబ్లీలో రేవంత్ ప్రస్తావిస్తున్నారని మండిపాటు
- సభకు, ప్రజలకు రేవంత్ క్షమాపణ చెప్పాలని డిమాండ్



హైదరాబాద్:కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడి యా వేదికగా ఫేక్ అకౌంట్లను సృష్టిం చి ప్రతిపక్షాలపై అత్యంత దుర్మార్గమైన దాడికి పాల్పడుతోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నాయకులే స్వయంగా నిర్వహిస్తున్న ఒక ఫేక్ అకౌంట్‌లోని పోస్టులను పట్టుకుని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రస్తావించడం కన్నా దౌర్భాగ్య పరిస్థితి మరొకటి లేదని ఎద్దేవా చేశారు.తాజాగా సోషల్ మీడియాలో కలకలం రేపుతున్న 'సంధ్యా రావు' అనే ఫేక్ అకౌంట్ వెనుక కాంగ్రెస్ పార్టీ హ్యాండ్లర్లే ఉన్నారని హరీశ్‌రావు ఆరోపించారు. ఆ నకిలీ ఖాతాలో చేసిన వ్యాఖ్యల ఆధారంగా ముఖ్యమంత్రి శాసనసభను తప్పుదోవ పట్టించారని, దీనికి బాధ్యత వహిస్తూ రేవంత్ రెడ్డి వెంటనే సభకు, ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సదరు ఫేక్ అకౌంట్‌పై తక్షణమే సమగ్ర విచారణ జరిపించి, దాని వెనుక ఉన్న ముఠాను అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీని తప్పుదోవ పట్టించిన అంశంపై ముఖ్యమంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇస్తామని... అలాగే ఈ పరువు నష్టం, నకిలీ ఖాతాల వ్యవహారంపై పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేయనున్నట్లు స్పష్టం చేశారు.

### తెలంగాణలో కరెంట్ వాడకం

## ఆల్-టైమ్ రికార్డ్



హైదరాబాద్:తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ వినియోగం సరికొత్త రికార్డు సృష్టించింది. బుధవారం ఉదయం 10:41 గంటలకు రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా 19,543 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదైంది. పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్‌ను విజయవంతంగా సరఫరా చేసినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ ఏడాది మార్చి 27న నమోదైన 19,506 మెగావాట్ల రికార్డును కేవలం ఆరు నెలల వ్యవధిలోనే అధిగమించడం గమనార్హం.గతేడాది ఇదే రోజు (2025 సెప్టెంబర్ 9) రాష్ట్రంలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 15,906 మెగావాట్లుగా నమోదైంది. దానితో పోలిస్తే, కేవలం ఏడాది వ్యవధిలోనే డిమాండ్ 23 శాతం పెరిగింది. రాష్ట్రంలో పెరగడమే ఈ రికార్డు స్థాయి డిమాండ్‌కు ప్రధాన కారణమని అధికారులు విశ్లేషిస్తున్నారు. గత కొన్నేళ్లుగా రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ స్థిరంగా పెరుగుతూ వస్తోంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 15,497 మెగావాట్లుగా ఉన్న గరిష్ఠ డిమాండ్, 2023-24లో 15,623 మెగావాట్లకు, 2024-25లో 17,162 మెగావాట్లకు పెరిగి, తాజాగా 19,543 మెగావాట్ల మైలురాయిని దాటింది.

# దాచారం గ్రామంలో 800 మొక్కలు నాటిన సర్పంచ్

**పచ్చదనంతో గ్రామాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యం**

**బెజ్జంకి, సెప్టెంబర్ 10 (ప్రజావాణి)**

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని దాచారం గ్రామాన్ని పచ్చదనంతో, ఆహ్లాదకరమైన వాతావరణంతో తీర్చిదిద్దే లక్ష్యంతో గ్రామ సర్పంచ్ బైరా మానస రాజేందర్ ఆధ్వర్యంలో విస్తృతంగా మొక్కలు నాటారు.ఎస్టీ కాలనీ రోడ్డు ఇరువైపులా మొదలుకొని స్మశానవాటిక ప్రాంగణం వరకు సుమారు 800 మొక్కలను నాటారు.ఈ సందర్భంగా సర్పంచ్ బైరా మానస రాజేందర్ మాట్లాడుతూ.. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఎస్టీ కాలనీ నుంచి స్మశానవాటిక పరిసరాల వరకు పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు,





భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలనే ఉద్దేశంతో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటినట్లు తెలిపారు.నాటిన మొక్కల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, క్రమం తప్పకుండా నీరు అందిస్తూ వాటిని పెంచుతామని చెప్పారు.గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా మొక్కల సంరక్షణలో భాగస్వాములు కావాలని, నాటిన ప్రతి మొక్కను ఒక బాధ్యతగా భావించి కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దీటి బాలనర్స్, వార్డు సభ్యులు గాదగోని అశోక్, సావనపల్లి రాజు, నేతి మహేష్, కనగండ్ల సోని, చెంద్రయ్య, ఓరుగల శంకర్, ఐల్లయ్య, రాజేశం, భాస్కర్, లింగం, బాలరాజు, మురళి, ఉపాధి హామీ కూలీలు, మేటి రమ,తదితరులు పాల్గొన్నారు.

# మద్దూరులో ఘనంగా ఆత్మ హత్యల నివారణ దినోత్సవం

**ఏ ఎన్ ఏం జ్యోతి ఆధ్వర్యంలో**
**కిషోర బాలికలతో ప్రతిజ్ఞ**
**ఆత్మ హత్యలతో సమస్యలు పరిష్కారం కావు**
**మద్దూరు గ్రామ సర్పంచ్ దామెర మల్లేశం**

**మద్దూరు సెప్టెంబర్10, ప్రజా వాణి,**

ఆత్మ హత్యల నివారణ దినోత్సవం పురస్కరించుకొని మద్దూరు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఏ ఎన్ ఏం జ్యోతి ఆధ్వర్యంలో ఆత్మ హత్యల నివారణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు, కిశోర బాలికలకు ఆత్మ హత్యల నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ దామెర మల్లేశం మాట్లాడుతూ తెలిసి తెలియని వయస్సులో యువతి యువకులు ఒత్తిడులను జయించలేక ఆత్మ హత్యలు చేసుకోవడంతో సమస్యలు పరిష్కారం కావని అన్నారు. ఎవరైనా అలాంటి ఆలోచనలు కలిగి ఉంటే కుటుంబానికి మంచిది కాదని దేవుడు ఇచ్చిన ఆయుష్షు ముగిసే వరకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చే బిడ్డలుగా సమాజంలో జీవించాలని అన్నారు. మానసికంగా ఎవరైనా




బాధపడుతుంటే తక్షణమే 14416 హెల్ప్ లైన్ నంబర్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు మంజుల,శోభ, కిశోర బాలికలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కూనవరంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ నిరసన: చంద్రబాబు అక్రమ అరెస్టు దినాన్ని బ్లాక్ డే గా పాటించిన పార్టీ శ్రేణులు

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం సెప్టెంబర్ 9**

పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు మరియు 53 రోజుల అనంతరం 2023 అక్టోబర్ 31న రాజమహేంద్రవరం సెంటర్ జైలు నుంచి ఆయన విడుదలైన ఘటనలకు మూడేళ్లు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిజం గెలిసింది సందర్భంగా కూనవరం మండల కేంద్రంలో పార్టీ నాయకులు, శ్రేణులు కొవ్వొత్తుల ర్యాలీతో నిరసన వ్యక్తం చేశారు. గతంలో ఆయన్ను అక్రమ కేసుల పేరిట 53 రోజుల పాటు జైలులో నిర్బంధించిన రోజును 'బ్లాక్ డే'గా పాటిస్తూ, మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమం మండల టీడీపీ ఉపాధ్యక్షులు చెలికాని ఉమ, యూనిట్ ఇన్‌చార్జ్ చెలికాని వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో . కూనవరం మండల కేంద్రంలో నాయకులు, తెలుగు మహిళలు, తెలుగు యువత కార్యకర్తలు చేతుల్లో కొవ్వొత్తులు పట్టుకుని ర్యాలీ నిర్వహించి, అప్పటి నిరంకుశ చర్యలను తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యానికే మాయని మచ్చఈ సందర్భంగా నాయకులు చెలికాని ఉమ, చెలికాని వెంకటలక్ష్మి మాట్లాడుతూ, నాడు అధికారంలో ఉన్న ప్రభుత్వం కేవలం రాజకీయ కక్షసాధింపుతోనే చంద్రబాబు నాయుడుపై తప్పుడు కేసులు బనాయించిందని మండిపడ్డారు. దేశం గర్వించదగ్గ సీనియర్ రాజకీయ నేతను జైలుపాలు చేసి ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ ప్రజల గొంతు నొక్కాలని చూసినా, చివరకు న్యాయమే



గెలిచిందని వారు స్పష్టం చేశారు. అక్రమ బంధనాలను ఛేదించుకుని ధర్మం, సత్యం వైపే విజయం నిలిచిందని, ప్రజల ఆశీస్సులతో ప్రజాపాలన మళ్లీ సాకారమైందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా ప్రతినిధులు, తెలుగు యువత నాయకులు, స్థానిక కూటమి శ్రేణులు మరియు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొని. జై చంద్రబాబు జై తెలుగుదేశం జై జనసేన జై బిజెపి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో భూతిన్చార్జి హెచ్ రాము కో ఆప్షన్ సభ్యులు షరీఫ్ గ్రామ కమిటీ అధ్యక్షులు హెచ్ రవి గడ్డం నవీను గద్దల శ్రీకాంత్ సాయిరాం ఎడ్ల వెంకటేశ్వర్లు భాను తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గణేష్ మండపాలకు ముందస్తు అనుమతులు తీసుకోవాలి

**మద్దూరు ఎస్సై మహమ్మద్ ఆసీఫ్**

**మద్దూరు సెప్టెంబర్ 10, ప్రజా వాణి,**

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునేందుకు నిర్వాహకు లు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని మద్దూరు ఎస్సై మహమ్మద్ ఆసీఫ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవ నిర్వాహకులకు పలు మార్గదర్శకాలను ఎస్సై మహమ్మద్ ఆసీఫ్ వెల్లడించారు. గణేష్ మండపాలు,విగ్రహాల రవాణా నిర్వాహకుల వివరాలను సంబంధిత ఆన్లైన్ పోర్టల్ లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు పోలీసు నిబంధనల ప్రకారం మండపాల ఏర్పాటుకు ముందే అనుమతి తీసుకోవాలని సూచించారు

ప్రతి మండపం వద్ద 24 గంటలు కనీసం ఇద్దరి వ్యక్తులు అందుబాటులో ఉండేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని చెప్పారు.

ఉత్సవాల పేరుతో ప్రజల నుంచి బలవంతంగా చందాలు వసూలు




చేయరాదని హెచ్చరించారు అలాగే మండపాల వద్ద లక్కీ డ్రా లు జూదం తరహా కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మండపాల వద్ద బాధ్యత ప్రమాణాలను పాటించాలని ఎస్సై సూచించారు.గణేష్ ఉత్సవ నిర్వాహకులు భక్తులు పోలీసు శాఖకు సహకరించి పండుగను శాంతియుతంగా సురక్షితంగా ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకోవాలని ఆయన కోరారు.

# చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

**- భూమి కోసం.. భుక్తి కోసం.. పేదల విముక్తి కోసం పోరాటం**



**బెజ్జంకి, సెప్టెంబర్ 10 (ప్రజావాణి)**

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కత్తి రమేశ్ గౌడ్, రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, పేదల విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్మరణీయమన్నారు. దేశ్‌ముఖ్‌లను, పోలీసులను ఎదిరించి తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యంగా పోరాడిన వీరవనిత ఐలమ్మ అని కొనియాడారు.ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, జెల్ల ప్రభాకర్ యాదవ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, రజక సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఎన్నికల ఫలితాలు కోదాడలో కాంగ్రెస్ పతనానికి నాంది

**- మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్..**



**కోదాడ, సెప్టెంబర్ 10/ ప్రజావాణి**

నిన్న జరిగిన ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో ఘన విజయం సాధించిన పైడిమర్రి నారాయణరావు ని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో పైడిమర్రి నారాయణరావు సాధించిన గెలుపు, కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరియు ఉత్తమ్ పద్మావతిల ఓటమికి పునాది వేసిందని పేర్కొన్నారు. ప్రస్తుతం కోదాడ నియోజకవర్గంలో కొనసాగుతున్న అరాచక, అకృత్య, అవినీతి పరిపాలనకు వ్యతిరేకంగా వ్యాపార వర్గాలు ఇచ్చిన స్పష్టమైన తీర్పే ఈ విజయానికి నిలువెత్తు నిదర్శనమని ఆయన విమర్శించారు. ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో వ్యాపార వర్గాలు ఇచ్చిన ఈ తీర్పు, రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి, ఉత్తమ్ పద్మావతికి ఎదురుకాబోయే ఘోర పరాభవానికి ప్రత్యక్ష నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు.

# వినాయక ఉత్సవాలకు పోలీసు అనుమతులు తీసుకోవాలి .. కాశీబుగ్గ డిఎస్పీ భవానీ

**పలాస ప్రజావాణి ప్రతినిధి**

పలాస సబ్ డివిజన్ లో వినాయక చవితి ఉత్స వాలకు పోలీసు అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలని కాశీబుగ్గ డీఎస్పీ భవానీ స్పష్టం చేశారు. ఈ మేరకు కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో ఆమే మాట్లాడుతూ సింగల్ విండో సిస్టం



ద్వారా అనుమతులు తీసుకోవాలని అన్నారు. భక్తిశ్రద్ధలతో, పరస్పర అంగీకారంతో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలని ఆమె సూచించారు. రాత్రి 10 గంటలు నుంచి ఉదయం 6 గంటల వరకు అధిక శబ్దం కలిగిన స్పీకర్లు , డీజేలు వాడవద్దని సూచించారు. డీఎస్పీ తో పాటు కాశీబుగ్గ సీఐ గ్రంథము.రామకృష్ణ ఉన్నారు.

# ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం

**కురవిలో 25 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

**డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి , సెప్టెంబర్ 10 ప్రజావాణి:**

కురవి పి ఆర్ టి యుమండల శాఖ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ కురవి పాఠశాల ప్రాంగణంలో గురువారం సాయంత్రం ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కురవి మండలంలో పనిచేస్తున్న 25 మంది ఉత్తమ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి కురవి మండల శాఖ అధ్యక్షులు



వెంపటి సీతారాములు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కురవి మండల తహసీల్దార్ విజయ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని అన్నారు. విద్యార్థులకు విద్యాబోధనతో పాటు వారిలో నైతిక విలువలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని సూచించారు.విశిష్ట అతిథిగా హాజరైన పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు మిరియాల సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన 6 డీఏలను వెంటనే విడుదల చేయడంతో పాటు పీఆర్సీని ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చాగట్లపూడి శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి ఆకుతోట శివప్రసాద్, మాజీ అధ్యక్షులు తుడి వెంకటేష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, శ్యామల దేవి, దామోదర్, మధుసూదనాచారి, జిల్లా బాధ్యులు దాసరి శేఖర్, దేవేందర్, సునీత తదితరులతో పాటు పలువురు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com